18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
ఆదివారం 20 అక్టోబర్ 2024 పేజీలు : 8

### రోడ్డు పనులు ప్రారంభమయ్యేలా

# సీఎంపై ఒత్తిడి తెస్తా

- రోడ్డుపై నరకాన్ని భరిస్తూ వస్తున్న
- కలెక్టర్ కార్యాలయాన్ని రాజేంద్రనగర్‌కు తరలించేందుకు కృషి
- పాలకవర్గం రైతుల అభివృద్ధికి పాటుపడాలి
- తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్
- పదవులు అడ్డుపెట్టుకుని రియల్‌ఎస్టేట్ చేయొద్దు
- ఎమ్మెల్యే కాలె యాదయ్య - రైతుల సమస్యలు పరిష్కారిస్తాం
- చైర్మెన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు



**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 19) :** హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి అప్పా-మన్నెగూడ రోడ్డు పనులు తొందరలో ప్రారంభమయ్యేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఒత్తిడి తీసుకువస్తానని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం ప్రమాణస్వీకారమహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంతకుముందు ఎమ్మెల్యే కాలె యాదయ్య నేతృత్వంలో మార్కెట్ యార్డు నుంచి ఎడ్లబండిపై రైతులతో ర్యాలీ నిర్వహించి చేవెళ్లలోని కేజీఆర్ గార్డెన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు, డైరెక్టర్లతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్పీకర్ మాట్లాడుతూ.... హైదరాబాద్-బీజాపూర్ రహదారి నరకంగా ఉందని, నరకాన్ని భరిస్తూ ప్రయాణం చేస్తున్నానని తెలిపారు. అప్పా-మన్నెగూడ రోడ్డు పనులు తొందరగా ప్రారంభమయ్యేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఒత్తిడి తెస్తానని పేర్కొన్నారు.

రోడ్డు విషయంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీతో చర్చించడం జరిగిందన్నారు. కొంగరకలాన్‌లో ఉన్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని రాజేంద్రనగర్‌కు తరలించేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం రూ. 7లక్షల కోట్లు అప్పు చేసిందని, ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేకుండా చేశారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం గాడీలో పడిందన్నారు. ఆయన ఆరోగ్యంగా ఉండాలని, ఇచ్చిన హామీలు నెరవేర్చాలని తెలిపారు. పదేళ్లలో బీఆర్‌ఎస్ రోడ్లు వేయాలేదని విమర్శించారు. చేవెళ్ల నియోజకవర్గానికి పంచాయతీరాజ్ నిధులు రూ. 25కోట్లు వచ్చాయని, ఆర్అండ్‌బీ నిధులు రూ. 50కోట్లు త్వరలో మంజూరు కానున్నాయని తెలిపారు. ఈ ప్రాంతానికి నీళ్లు రాకుండా చేసింది కల్వకుంట్ల కుటుంబం అని అన్నారు. ప్రాణహిత నీళ్లు ఈ ప్రాంతానికి రావని, పాలమూరు నీళ్లే ఈ ప్రాంతానికి వస్తాయని తెలిపారు. కొత్తగా ఎన్నికైన చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ పాలకవర్గంమార్కెట్‌కు సంబంధించిన కోల్డ్ స్టోరేజీ, ఇతర సదుపాయాలపై తీర్మాణం చేసుకుని ఎమ్మెల్యేకు అందించాలన్నారు. వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. వికారాబాద్‌తో పాటు చేవెళ్ల

మిగతా 2లో

# మణప్పురం నుండి 3 కిలోల బంగారం మాయం

- ★ పరారైన బ్రాంచ్ మేనేజర్ విశాల్
- ★ బంగారం విలువ రూ. 3 కోట్ల పైనే ఉంటుందని అంచనా
- ★ కస్టమర్లకు చెందిన 63 ప్యాకెట్లు ఎత్తుకెళ్లినట్లు వెల్లడి
- ★ బ్రాంచ్ కార్యాలయంలో బాధితులు ఆందోళన



**వికారాబాద్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 19) :** తాకట్టు పెట్టిన బంగారంతో మేనేజర్ ఉడాయించిన సంఘటన వికారాబాద్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. గోల్డ్ లోన్ బ్రాంచ్ మేనేజర్ గా పనిచేస్తే నెలకు రూ. 30 వేల జీతం మాత్రమే వస్తుంది. అదే బంగారం దొంగతనం చేస్తే రాత్రికి రాత్రి కోటీశ్వరున్ని అవుతాను అనుకున్నాడో ఏమో. మణప్పురం గోల్డ్ లోన్ బ్రాంచ్ మేనేజర్ గా పనిచేస్తున్న ఓ వ్యక్తి 3 కిలోల బంగారంతో పరారయ్యాడు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ ప్రాంతానికి చెందిన రాజేందర్ రెడ్డి అనే వ్యక్తి వికారాబాద్ ఆలంపల్లి మణప్పురం గోల్డ్ లోన్ బ్రాంచ్ లో 7 తులాల బంగారం తాకట్టు పెట్టి రూ. 3 లక్ష 30 వేలు తీసుకున్నాడు. గత నాలుగు రోజుల క్రితం తాకట్టు పెట్టిన బంగారం విడిపించుకుందామని ఆలంపల్లి గోల్డ్ లోన్ బ్రాంచ్ కార్యాలయానికి వెళ్ళాడు. సర్వర్ ప్రాబ్లమ్ ఉండనే సాకుతో రేపు మాపు అంటూ రెండు రోజులు ఆఫీస్ చుట్టూ తిప్పినట్లు బాధితుడు చెబుతున్నాడు. అప్పుడే బ్రాంచ్ లో పనిచేస్తున్న ఇతర సిబ్బంది మాట్లాడుకోవడం విన్న అతడికి

మిగతా 2లో

# ప్రపంచ దేశాలు శాంతి మార్గంలో నడవాలి

★ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ మేజర్‌న్యూస్ (అక్టోబర్ 19) :** ప్రపంచ దేశాలు శాంతి మార్గంలో నడుచుకోవాలని, పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడిని ఆపాలని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సత్య భారతి ఫంక్షన్ హాల్ లో యుద్ధం వద్దు - ప్రపంచ శాంతి కావాలి అంటూ అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా ప్రథమ మహాసభ నిర్వహించారు. ఈ సభకు ఏఐపిఎస్ఓ (అయిఫ్సో) జాతీయ నేత, పీస్ అవార్డు గ్రహీత, మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ... ప్రపంచ దేశాలు శాంతిని కోరుకోవాలని సూచించారు. అమెరికా, రష్యా, భారత్ వంటి పెద్ద దేశాలు యుద్దాలు జరగకుండా శాంతిని నెలకొల్పాలని అన్నారు. యుద్దాలు వల్ల ఆర్థిక వ్యవస్థలు చిన్న భిన్నం అవుతాయని, అలాగే ప్రాణ నష్టం, పర్యావరణ నష్టం అధిక స్థాయిలో

మిగతా 2లో

## డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ భారత రత్న అందరికి.. ఆదర్శం ప్రాయులు



10

## రోడ్డు పనులు ప్రారంభమయ్యేలా

# సీఎంపై ఒత్తిడి తెస్తా







నియోజకవర్గాన్ని పెద్ద ఎత్తున్న అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు.

**పదవులు అడ్డుపెట్టుకుని రియల్ఎస్టేట్ చేయొద్దు : ఎమ్మెల్యే కాలె యాదయ్య**

పదవీ వచ్చిందని ఇష్టం వచ్చినట్లు వ్యవహరించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకోవద్దని తెలిపారు. రైతులకు సేవలందించాలని సూచించారు.రైతుల కష్టాలు తెలుసుకుని వాటిని పరిష్కరించాలని వివరించారు. పార్టీకి సేవ చేస్తే పార్టీ గుర్తిస్తుందని తెలిపారు. చేవెళ్లలో డిజిటల్ లైబ్రరీకి కృషి చేయాలని జిల్లా గ్రంథాలయ చైర్మెన్‌కు విన్నవించారు. నూతనంగా ఎన్నికైన చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం అందరితో కలిసిమెలిసి ఉంటూ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

**రైతుల సమస్యలు పరిష్కారిస్తాం : చైర్మెన్, వైస్ చైర్మెన్**

చేవెళ్ల వ్యవసాయ మార్కెట్‌కమిటీ అభివృద్ధితో పాటు రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు అన్నారు. ప్రమాణస్వీకారం అనంతరం వారు మాట్లాడుతూ.... పార్టీ అభివృద్ధి కోసం ఎన్నో ఏళ్లు కష్టపడ్డామని, పార్టీ గుర్తించి పదవీ ఇచ్చిందన్నారు. పార్టీలో కష్టపడ్డా వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. రైతులపై తమకు పూర్తి అవగాహన ఉందని, రైతుల సమస్యలు పరిష్కారానికి నిరంతరం పాటుపడుతామన్నారు. చేవెళ్ల, ఆలూర్ రోడ్డు పక్కన కూరగాయాలు అమ్ముతున్న వ్యాపారులపై శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు. వ్యాపారులు సురక్షితప్రాంతంలో వ్యాపారం చేసుకునేలా అవకాశం కల్పిస్తామన్నారు. బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ పార్టీ పెద్దల సలహాలు తీసుకుంటూ ముందుకు సాగుతామన్నారు.

తమ పదవీకి కృషి చేసిన ఎమ్మెల్యే కాలె యాదయ్య, నాయకులకు రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ మధుసూదన్‌రెడ్డి, సీనియర్ నాయకులు సున్నపు వసంతం, జనార్ధన్‌రెడ్డి, బల్వంత్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతీకృష్ణారెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి రియాజ్, గ్రేటు మార్కెట్ కమిటీ కార్యదర్శి ఆశ్వక్, నర్సింగ్ మార్కెట్‌కమిటీ కార్యదర్శి సుజాత, చేవెళ్ల, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ కార్యదర్శి మహేందర్, మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి, మాజీ సర్పంచులు శైలజాఆగిరెడ్డి, రమేష్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, ఎండీ జహంగీర్, ముడిమ్యాల సొసైటి వైస్ చైర్మెన్ ఎర్ర మల్లేష్, మండల ఓబీసీసెల్ అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్, మండల యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, డైరెక్టర్లు మున్నూర్ జనార్ధన్, పడాల లలిత, మల్లేష్, అనీఫ్, సత్యనారాయణ,యాదిరెడ్డి, నరేందర్, నాయకులు షాబాద్ దర్శన్, మొయినాబాద్ పీఏసీఎస్ చైర్మెన్ చంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ పట్నం రాంరెడ్డి, మార్కెట్ కమిటీ సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

# మణప్పురం నుండి 3 కిలోల బంగారం మాయం



బ్రాంచ్ మేనేజర్ విశాల్, 63 మంది కస్టమర్లకు చెందిన 63 బంగారం ప్యాకెట్లు ఎత్తుకెళ్లినట్లు తెలిసింది. 3 కిలోలకు పైగా ఉన్న అట్టి బంగారం విలువ సుమారు రూ.3 కోట్ల 25 లక్షల పైనే ఉంటుందని తెలుస్తుంది. ఈ విషయాన్నీ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో గత శుక్రవారం నుండి వికారాబాద్ లో ఈ న్యూస్ చర్చనీయాంశం అయ్యింది. దాంతో ఆలంపల్లి మణప్పురం గోల్డ్ లోన్ బ్రాంచ్ లో బంగారం తాకట్టు పెట్టిన కస్టమర్లు అందరు శనివారం ఉదయం బ్రాంచ్ కార్యాలయానికి చేరుకున్నారు. ఒకేసారి వందల మంది వచ్చి మా బంగారం ఉందా..? లేదా..? చెక్ చేసి చెప్పాలని సిబ్బందిని నిలదీశారు. అంతమంది ఒకేసారి రావడంతో పోలీసులకు ఫిర్యాదు చేశామని, పోలీసుల దర్యాప్తు అయిపోయాకే వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. ఇదిలాఉంటే మణప్పురం గోల్డ్ లోన్ ప్రధాన కార్యాలయం నుండి వచ్చిన సిబ్బంది బాధితులకు భరోసా కల్పిస్తూ.. దేశ వ్యాప్తంగా మా బ్రాంచీలు ఉన్నాయని, త్వరలోనే మీ గోల్డ్ మీకు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని, ఎవరు అధైర్య పడద్దు అని భరోసా ఇవ్వడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు.

# ప్రపంచ దేశాలు శాంతి మార్గంలో నడవాలి

జరుగుతుందన్నారు. ప్రపంచంలో ఎన్నో యుద్ధాలు జరిగాయని వాటి అంచన వేయటం కష్టమన్నారు.మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాట్లాడుతూ...తాను 35 ఏళ్లుగా ఏ సంస్థలో పని చేయడం జరుగుతుందని,అందులో తనకు తాను చేసిన కృషికి గుర్తించి అవార్డులు రావడం జరిగిందన్నారు.ప్రపంచ దేశాలను శాంతి మార్గంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ కొత్వాల్ ఒబెదుల్ల, అయిఫ్సో రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి సుధాకర్,న్యాయవాది కే.వీ.ఎల్, అయిఫ్సో ముఖ్య నాయకులు రఘుపాల్,మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అర్థ సుధాకర్ రెడ్డి ,నాయకులు తదితరులు అన్నారు.



## ఆలయ అభివృద్ధిలో

# చల్లా దంపతులు



**ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 19):** పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిలో ఫరూఖ్‌నగర్ మాజీ ఎంపీపీ, టీడీపీ నాయకులు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి, స్వప్న దంపతులు తమవంతు సహాయ సహకారాలు అందించారు. శనివారం వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన వెంకటేశ్వర్ రెడ్డి దంపతులు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు ఆధ్వర్యంలో ఆలయంలో నూతనంగా నిర్మిస్తున్న గరుడ, హనుమ ప్రాకార గోపుర నిర్మాణాల కోసం తమ వంతుగా లక్ష రూపాయల చెక్కును ఆలయ సిబ్బందికి అందించారు. ఈ సందర్భంగా చల్లా వెంకటేశ్వర్ రెడ్డి దంపతులను మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఒగ్గు కిషోర్, మురళీమోహన్ (అప్పి), మధు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 19):** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించి ప్రతిభ కనబరచాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం క్యాంపు కార్యాలయంలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ షాద్‌నగర్ జోన్ విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ నెల 20 నుండి జిల్లా స్థాయిలో తుక్కుగూడలో నిర్వహించే అండర్-14, అండర్-17 విభాగాల్లో క్రీడల్లో పాల్గొంటున్న విద్యార్థుల కోసం ఎమ్మెల్యే సొంతంగా ట్రాన్స్‌పోర్టు ఖర్చులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనే విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి పుట్టిన గ్రామానికి, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, ఎంఈవో మనోహర్, హెచ్‌ఎం పద్మశ్రీ శైలజ, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జోనల్ సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి, పీఈటీ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# సదర్ ఏర్పాట్లపై సమావేశం



**షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 19):** ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం సదర్ పండగ ఏర్పాట్లపై శనివారం యాదవ సంఘం పెద్దలు, నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సదర్ పండగ నిర్వహించే తేదీ, పలు అంశాల పట్ల చర్చించేందుకు గాను ఈనెల 24న సమావేశం నిర్వహించనున్నామని, ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న యాదవ సోదరులు హాజరు కావాలని వారు కోరారు. 24న ఈడెన్ ప్లాజా సమీపంలోని మల్లికార్జున మినీ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి అందరు హాజరు కావాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా నిర్వహించే సదర్ వేడుకను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వై. యాదయ్య యాదవ్, గున్న భీమయ్య యాదవ్, సింగిల్ విండో చైర్మన్ బక్కన్న యాదవ్, జంగ నర్సింలు యాదవ్, దంగు శ్రీనివాస్ యాదవ్, నడికూడ రఘునాథ్ యాదవ్, యాదగిరి యాదవ్, చక్కటి వెంకటేష్ యాదవ్, మల్లేష్ యాదవ్, నర్సింలు యాదవ్, శ్రీనివాస్ యాదవ్, ప్రవీణ్ యాదవ్, అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏ ప్రతిపాదికన పంచాయతీలను గ్రేటర్‌లో విలీనం చేస్తున్నారు

- రాష్ట్ర సర్కార్‌కు నోటీసులు జారీచేసిన హైకోర్టు
- ఔటర్ బయటి ప్రాంతాల్లోని గ్రామాల భాధితులు హైకోర్టులో పిటిషన్
- కీసరలో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడి ంచిన నాయకులు

కీసర,మేజర్‌న్యూస్ఃకీసర మండల ఔటర్ రింగురోడ్డు చూట్టు ఉన్న గ్రామపంచాయతీలను ఏ ప్రతిపాదికన మున్సిపల్‌లో విలీనం చేస్తున్నారో తెలుపాలంటూ హైకోర్టులో పిటిషన్ వేసిన్నట్లు మండలానికి చెందిన పలువురు మీడియాకు తెలిపారు. హైకోర్టు రాష్ట్ర సర్కార్‌కు సైతం వివరణ ఇవ్వాలంటూ నోటీసులు జారీచేసిన్నట్లు తెలియజేశారు. కీసర మండలంలోని రాంపల్లి దాయర, కీసర, బోగారం, యాద్గార్‌పల్లి, అంకిరెడ్డిపల్లి గ్రామాలను సమీప మున్సిపాలిటీలో ఏ ప్రతిపాదికన విలీనం చేస్తున్నారో వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించిందన్నారు. ఈ మేరకు సంబందిత అధికారులకు నోటీసులు జారీచేస్తూ తదుపరి విచారణ ఈనెల 21కి వాయిదా వేసిందని రాంపల్లి దాయరకు చెందిన మాజీ వార్డు మెంబర్ ముక్క మహేందర్, మాజీ సర్పంచ్ గంగి మల్లేశ్, మాజీ ఉప సర్పంచ్ కందాడి శ్రీనివాస్ రెడ్డి, బి.రాంబాబు, గండు లాలీ యాదవ్, జనగాం మహేందర్ భూపతి, కౌకుట్ల. శ్రీకాంత్ రెడ్డి, ఎస్.భూపాల్ రెడ్డి, సి.హెచ్ నాగరాజు, ఎస్.సుదర్శన్, సింగారం నారాయణలు హై కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన్నట్లు తెలియజేస్తు పలు విషయాలను విలేకరుల సమావేశం నిర్వహించి వెల్లడించారు... పైన పేర్కొన్న గ్రామాలను మున్సిపాలిటీల నుంచి తొలగించి పంచాయతీలుగానే కొనసాగించాలని ఈ పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అశోక్ ఆరాదే. జస్టిస్ శ్రీనివాసరావు ధర్మాసనం విచారణ చేపట్టిందన్నారు. పిటిషనర్ల తరపున న్యాయవాది పూస మల్లేశ్, బి.హనుమంతు, ఎం.నర్సింహలు వాదనలు వినిపించారన్నారు. పైన తెలిపిన గ్రామాలను మున్సిపాలిటీల్లో కలుపుతూ సెప్టెంబర్ 2 2024న రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన జీవో నంబర్ 3ని వెంటనే రద్దు చేసి తమ గ్రామాలను పంచాయతీలుగానే కొనసాగించాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలుగా మార్చడం అంటే భారత రాజ్యాంగంలోని 73వ రాజ్యాంగ సవరణ చట్టం నిబంధనలలోని పార్ట్-9ని ఉల్లంఘించినట్లేనని అవుతుందన్నారు. ఆర్టికల్ 243 ఈ ప్రకారం ఐదేళ్ల పదవీకాలం పూర్తి కాగానే మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి. కానీ రాష్ట్ర ఫిబ్రవరి 2, 2024 నాటికి స్థానిక సంస్థల ఎన్నికలు సమయం ముగిసినా నేటికి ఎన్నికలను నిర్వహించలేదన్నారు. పంచాయతీలను మున్సిపాలిటీలుగా మార్చాలంటే జనాభా పెరుగుదలపై ఆధారపడి ఉంటుందని అంతేకాకుండా గ్రామ పంచాయతీల్లో వ్యవసాయం, వివిధ ఉపాధి పనుల మార్పులపై ప్రభావం చూపుతుందని గుర్తుచేశారు. అయినా ప్రభుత్వం మార్చాలని నిర్ణయించినప్పుడు తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం, 2018లోని నిబంధనలను అనుసరించాలి కానీ అవేవీ అనుసరించకుండా పంచాయతీలను మార్చడంతో అక్కడ ఉపాధి కూడా కరువై మహాత్మాగాంధి ఉపాధి పనుల కింద కీసర మండలంలో దాదాపు 2900 మందికి ఉపాధి లేకుండా పోతుందని ధర్మాసనం దృష్టికి తీసుకుపోయామన్నారు. మున్సిపాలిటీల్లో కలిపిన గ్రామాలను తిరిగి పంచాయతీలుగా మార్చి ఇక్కడ నివసిస్తున్న జనాభాను ఆదుకోవాలని ధర్మాసనాన్ని కోరిన్నట్లు తెలిపారు. తమ తరుపు వాదనలు విన్న ధర్మాసనం రాష్ట్ర సర్కార్‌కు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను ఈనెల 21కి వాయిదా వేసిందని తెలియజేశారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 19)ఆప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పిడిఎస్ బియ్యం రవాణా చేసిన, నిల్వ చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ అన్వేష్ రెడ్డి తెలిపారు. కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ సమీపంలో శనివారం 3క్వింటల్ రేషన్ బియ్యనీ ఏపీ 15 ఎక్స్2043 నంబర్ గల ఆటోలో అక్రమంగా తరలిస్తుండగా అట్టి ఆటోని పోలీస్ లు పట్టుకుని కడమంచి శ్రీకాంత్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పేద ప్రజల కోసం ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని కొంతమంది దళారులు ప్రజల దగ్గర నుంచి తక్కువ రేటుకు కొనుగోలు చేసి వ్యాపారస్తులకు ఎక్కువ రేటుకు అమ్ముకొని సొమ్ముచేసుకుంటున్నట్లు తెలిపారు. అలాంటి వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆర్బిఓఎల్ ఎండీ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 19)కుల్కచర్ల మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన రాములు గౌడ్ నగరంలో ఓ దినపత్రికలో జర్నలిస్టుగా పనిచేస్తున్నడు. గురువారం సాయంత్రం విధులు నిర్వహించుకొని నార్సింగి నుండి తన బైక్ పై వెళ్తుండగా వెనుక వైపు నుంచి వేగంగా టిప్పర్ ఢీకొట్టింది. సంఘటన స్థలంలోనే రాములు గౌడ్ దుర్మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఆర్బిఓఎల్ వారి స్వగ్రామం తిర్మలాపూర్ వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మాజీ డైరెక్టర్ నర్సింహులు గౌడ్, వార్ల రామచంద్రయ్య, పీరంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాలు రాసే చేతుల్లో చీపురులు



దోమ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 19)ః పాఠాలు చెప్తారని పాఠశాలకు పిల్లలను పంపిస్తే బీసీ వసతి గృహాల్లో విద్యార్థులచే పనులు చేయిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. వికారాబాద్ జిల్లా దోమ మండల కేంద్రంలోని గల బీసీ హాస్టల్లో సిబ్బంది పిల్లలతో చీపురులను చేతికిచ్చి చెత్తను ఊడిపిస్తున్నారని స్థానికులు తెలుపుతున్నారు. ఇదేంటని కొందరు అడగగా పొంతన లేని సమాధానం చెబుతున్నట్లు తెలుస్తుంది. ఓ పక్క ప్రభుత్వం వారికి సూచనలు ఇస్తున్న అవి ఏమాత్రం లెక్కచేయకుండా తమకు ఇష్టం వచ్చినట్లుగా పిల్లలతో పనులు చేయిస్తున్నారని స్థానికులు తెలుపుతున్నారు. పై అధికారులు స్పందించి అక్షరాలు రాసే పిల్లలను వెట్టి చాకిరి చేయనివ్వకుండా తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## అట్టహాసంగా జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీలు



★ ప్రారంభించిన జిల్లా విద్యాధికారి రేణుకాదేవి

వికారాబాద్, మేజర్ న్యూస్ 9అక్టోబర్ 19)ః జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డైట్ కళాశాలలో జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీలు అట్టహాసంగా జరిగాయి. ఈ పోటీలను జిల్లా విద్యాధికారి రేణుకాదేవి ప్రారంభించారు. ఈ -టీలలో జిల్లాలోని వలు పాఠశాలలకు చెందిన 150 మంది విద్యార్థులు పాల్గొని వారి ప్రతిభను చాటారు. 6 అంశాలపై ఈ పోటీలను నిర్వహించారు. నృత్యం(క్లాసికల్-ట్రడీషనల్), సంగీతం, ఏక పాత్రాభినయం, చిత్రలేఖనం, నాటిక, కథలు చెప్పడం అనే అంశాలపై జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ రేణుకా దేవి మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, పుణ్యాన్ని పెంపొందించేందుకు ఈ కళా ఉత్సవ్ పోటీలు దోహదవడుతాయని తెలిపారు. దేశ సమైక్యతను, సత్ప్రవర్తనను పెంపొందించడంతో పాటు కళల పట్ల విద్యార్థులకు ఉన్న అభిరుచిని గుర్తించడం రుగుతుందన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులను రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. త్వరలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ పోటీలో పాల్గొనేందుకు జిల్లా -యిలో ఎంపిక కాబడిన విద్యార్థులకు సంబంధిత ఉపాధ్యాయులు తర్ఫీదు నివ్వాలని సూచించారు. రాష్ట్ర స్థాయిలో సైతం ఆయా అంశాలపై జరిగే పోటీలలో ఈ ప్రాంత విద్యార్థులు ప్రతిభను చాటి జిల్లా కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ రామ్ మస్తాన్, న్యాయ నిర్ణేతలు శివ జ్యోతి, ప్రవంతి, శ్రీనివాస్, శ్రీకాంత్. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ పై దాడి చేసే అధికారం ఎవరిచ్చారు

★ జేకే హరినాథ్ తెలంగాణ

రాష్ట్ర జర్నలిస్టుల కార్యనిర్వాహక కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్

★ రిపోర్టర్ నిట్ట సుదర్శన్ పై దాడి పట్ల జేకే హరినాథ్ ఖండన

★ నిందితులను పట్టుకొని శిక్షించాలని డిమాండ్



మేడ్చల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 19)ః భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం జగదాంబ గుంపు సమీపంలో శుక్రవారం రాత్రి నిట్ట సుదర్శన్ అనే రిపోర్టర్ పై కొంతమంది దుండగులు దాడి చేశారు. దాడిలో గాయపడిన సుదర్శన్ ప్రస్తుతం ఖమ్మంలో చికిత్స పొందుతున్నాడు. ఈ దాడికి కారణమైన వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల కార్యనిర్వాహక కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ జేకే హరినాథ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జేకే హరినాథ్ మాట్లాడుతు సమాజంలో అక్రమమార్గాల ద్వారా సంపాదనకు తెగబడిన సంఘ విద్రోహ శక్తులే రిపోర్టర్లపై ఇలాంటి దాడులకు పాల్పడతారన్నారు. రిపోర్టర్లపై దాడి చేసి చంపే అధికారం వారికి ఎవరిచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రిపోర్టర్ నిట్ట సుదర్శన్ పై దాడి అత్యంత పాశవిక చర్యని ఈ నాగరిక సమాజంలో దాడులకు తావు లేదన్నారు. ఇప్పటికైనా వెంటనే నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# దేవాలయాలపై దాడులను అరికట్టాలి

★ విహెచ్‌పి ప్రాంత సహకార్యదర్శి చింతల వెంకన్న





**మహేశ్వరం, మేజర్‌న్యూస్(అక్టోబరు 19):** తెలంగాణ రాష్ట్రంలోని దేవాలయాల పై జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టాలని విహెచ్‌పి తెలంగాణ ప్రాంత సహకార్యదర్శి చింతల వెంకన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో హిందు దేవాలయాల పై జరుగుతున్న దాడులకు నిరసనగా వి హెచ్ పి, భజరంగ్ దళ్ నేతలు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం తుక్కుగూడ ఫ్లైఓవర్ నుండి డిసిపి ఆఫీస్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇస్లామిక్ తీవ్రవాదాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో వరుసగా దేవాలయాలపై దాడులు జరుగుతున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ కనీసం స్పందించకపోవడం హిందూ వ్యతిరేక శక్తులను ప్రోత్సహించడమేనని విమర్శించారు.

ఓటు బ్యాంకు రాజకీయాలకు కక్కుర్తి పడి హిందూ దేవాలయాలు ధ్వంసం అవుతున్నా పట్టించుకోకపోవడం దుర్మార్గమైన చర్య అని దుయ్యబట్టారు. స్వయంగా ముఖ్యమంత్రి వద్దే హోంశాఖ కూడా ఉన్నప్పటికీ రేవంత్ రెడ్డి గారు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలుగుతున్న కూడా పట్టించుకోకపోవడం చేతకానితనం అన్నారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ మందిరానికి ఆనుకొని ఉన్న మసీదు టెర్రరిస్టులకు అడ్డంగా మారిందన్నారు. విదేశాల నుంచి, ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా వచ్చి భాగ్యనగర్ లో అనేకమంది ఉగ్రవాదులు తిష్ట వేస్తున్న కూడా ఇక్కడి నిఘువ్యవస్థ పట్టించుకోకపోవడం అత్యంత దారుణం అన్నారు. మానసిక ఉల్లాసానికి సంబంధించిన శిక్షణ పేరుతో ఉగ్రవాదపు శిక్షణ కొనసాగిస్తున్న కూడా ఇప్పటివరకు ఈ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత హేయమన్నారు. ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్న మునావర్ జామ అనే టెర్రరిస్టును పట్టుకోవడంలో పోలీస్ యంత్రాంగం ఘోరంగా విఫలమైందని దుయ్యబట్టారు. మునవర్ చామ శిక్షణ కేంద్రంలో ఇప్పటివరకు శిక్షణ పొందిన వందల మంది విద్యార్థుల జాడలేదని.. వారంతా ఉగ్రవాద శిక్షణ పొంది శాంతి భద్రతలను విఘాతం కలిగించే పనిలో నిమగ్నమై ఉన్నారని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో దేవాలయలే లక్ష్యంగా హిందుత్వం పై దాడి జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఘాటుగా స్పందించారు. రాష్ట్రంలోని మసీదులలో తనిఖీలు నిర్వహించాలని, ఉగ్రవాదుల జాడ తెలుసుకొని కఠినంగా చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ డిమాండ్ చేశారు. పాత నగరం ఓల్డ్ సిటీలో ఇప్పటికే దాదాపు పలు దేవాలయాలు మాయమయ్యాయని, మిగిలిన దేవాలయాలను టార్గెట్ చేసుకొని రోజుకు రోజు యదేచ్ఛగా దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్రంలోని దేవాలయాలకు రక్షణ కల్పించాలని, ఈ విషయంలో దేవాదాయ శాఖ ప్రత్యేక చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేవాదాయ ఆస్తులు, దేవుడి హుండీ పైనే కన్ను వేసిన దేవాదాయ శాఖ.. దేవుడి భద్రత, పవిత్రత విషయంలో చేతులెత్తేయడం దుర్మార్గమైన వ్యవహారమని ఖండించారు. దేవుడి ఆస్తులను కాజేసి దేవుడిని గాలికి వదిలేసే దేవాదాయ శాఖ తీరు అత్యంత హేయమని ఆక్షేపించారు. ఈ రాష్ట్రంలో ఇస్లామిక్ టెర్రరిస్టు భావజాలం గల వ్యక్తులను పసిగట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ నాయకులు విహెచ్‌పి జిల్లా అధ్యక్షులు సౌకుంట్ల శ్రీనివాస్, ప్రాంత సహకార దర్శి చింతల వెంకన్న, సంబగ్ దుర్గా వాహిని సంయోజిక మాధవి, విభాగ్ సహకారదర్శి బూర్గు రమణ, విహెచ్‌పి జిల్లా కార్యదర్శి మండల రాజు, జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి సిద్దు, బజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ ఎర్ర రాఘవేందర్, బజరంగ్దళ్ జిల్లా సహ సంయోజక్ మండల ఈశ్వర్, జిల్లా ధర్మప్రసార్ ప్రముఖ రామిరెడ్డి, జిల్లా గోరక్ష ప్రముక్ సంతోష్ , మహేశ్వరం ప్రఖండ అధ్యక్షులు వినోద్, కందుకూరు అధ్యక్షులు ఎగిడి అనిల్ , కందుకూరు కార్యదర్శి సురేష్, అమీర్‌పేట్ ప్రక్కండా అధ్యక్షులు కడల మహేష్, వీరపట్నం అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, పటేల్ గూడ ప్రఖండ సంయోజక్ అచ్చన్న కిషోర్, ఏబీవీపీ నాయకులు కందడి శ్రీరామ్ , లక్ష్మణ్, శ్రీకాంత్ , ఆ. శ్రీను , నాయకులు బరిగెల రాజు , సుధాకర్, బోధ యాదగిరి రెడ్డి, రాజమౌని రాజు , ఉటు మహేందర్ , అంజి రెడ్డి, ఎర్ర పాండు, గుత్తి రాజు, డిల్లి అనిల్, మల్లేష్ నవీన్, సాయి కిరణ్, నరసింహ, మల్లేష్, కార్తీక్, బుగ్గని శంకర్, బజరంగ్ దళ్,విహెచ్‌పి,ఏబీవీపీ , హిందు వాహిని, అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ మంఖాలమ్మ ఆలయంలో
# మహా శాంతి హారతి

★ హారతిలో పాల్గొన్న ఛైర్‌పరసన్ హేమలతరాజుగౌడ్



**మహేశ్వరం, మేజర్‌న్యూస్(అక్టోబరు 19) :** గత కొన్ని నెలలుగా హిందువుల అమ్మవారి ఆలయాల పై కక్షగట్టి మరి వరుసగా దాడులు చేస్తున్నారని మొదటగా రక్షాపురంలో, మైలార్‌దేవ్‌పల్లి లో, ఎగ్జిబిషన్ గ్రౌండ్లో, మొన్న సికింద్రాబాద్ లోని ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలోకి చొరబడి విగ్రహాన్ని ధ్వంసం చేయడంతో యావత్ హిందూ సమాజాన్ని కల్చివేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందువుల ఐక్యత చాటి చెప్పడానికి తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ మంఖాలమ్మ దేవాలయంలో శాంతి కొరకు ఆలయాలలో మహా శాంతి హారతి ఇవ్వడం జరిగిందని మహా శాంతి హారతి నిర్వహించినందుకు హిందువుల ఐక్యతను చాటి చెప్పినందుకు ఛైర్ పర్సన్ బరిగెల హేమలత రాజు గౌడ్ హిందూ బంధువుల ముందుండాలని తెలిపారు. ఈ సందర్భంగా హేమలత రాజుగౌడ్ మాట్లాడుతూ... హిందువులకు ఏమైనా జరిగినప్పుడు అన్ని రాజకీయాలు పక్కన పెట్టి హిందువుల పక్షాన నిలబడి పోరాడాలని అలా పోరాడిన వాడే నిజమైన హిందువు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జపాల భావన సుధాకర్, బాలరాజ్ ,ప్రశాంత్ మహిళామూర్తులు, హిందూ బంధువులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో
# పాలకవర్గానికి సన్మానం

– పాలకవర్గం రైతుల సంక్షేమానికి పాటుపడాలి

– యువనాయకులు బురాన్ రాజు



**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 19) :** చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారోత్సవ సందర్భంగా చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు, డైరెక్టర్ పడాల లలితరాములను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యువనాయకులు బురాన్ రాజు మాట్లాడుతూ.... నూతనంగా ఎన్నికైన పాలకవర్గం రైతుల సంక్షేమానికి పాటుపడాలని తెలిపారు. రైతుల పక్షాన ఉంటూ రైతులకు న్యాయం చేయాలని కోరారు. రైతును రాజును చేసేందుకు నిరంతరం పాటుపడాలన్నారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్, సంఘం సభ్యులు బ్యాగరి శ్రీనివాస్, బ్యాగరి జంగయ్య, మద్దెల జంగయ్య, సత్యానందం, శ్రీనివాస్, గజ్జెల యాదయ్య, అజయ్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## సునీల్ బన్సాలిని సన్మానించిన తోకల శ్రీనివాస్ రెడ్డి



**శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 19) :** రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి బీజేపీ సీనియర్ ముఖ్య నాయకులతో కలిసి శంషాబాద్ మున్సిపాలిటీ ఈలైట్ హొటల్ లో నిర్వహించిన బీజేపీ సంస్థాగత పర్వం సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశం కి ముఖ్య అతిథిగా విచ్చేసిన సునీల్ బన్సాలిని శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం వారితో కలిసి సమావేశంలో పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో బాల్య వివాహా, బాల కార్మిక నిర్మూలనపై అవగాహన





**శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 19):** ఆశ్రిత ఎన్జీవో రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ మాధవి రెడ్డి ఆధ్వర్యంలో శంషాబాద్ పట్టణంలోని, అంబేద్కర్ చౌరస్తాలో బాల్య వివాహాలు, బాల కార్మికుల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాధవి రెడ్డి కోఆర్డినేటర్, పర్వతాలు కోఆర్డినేటర్, దశరథ్ సోషల్ వర్కర్, జీ రాధికా సోషల్ వర్కర్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... సమస్యలను సమాజంలో తీవ్రమైనవిగా పేర్కొని, వాటి ప్రభావాల గురించి వివరించారు. ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ రంగా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతాలు మాట్లాడుతూ.. ప్రభుత్వాలు ప్రజల మధ్య అవగాహన కల్పించాలి సిపిఐ పార్టీ ద్వారా బాల కార్మికుల నిర్మూలన మరియు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భవన కార్మికుల సంఘం అధ్యక్షుడు ప్రభువు ముదిరాజ్, నర్రగిరి, మరియు సిపిఐ సీనియర్ నాయకులు యాదగిరి పాల్గొన్నారు. జి. రాధిక, సోషల్ వర్కర్, పిల్లలను స్కూలుకు పంపించి చదువుకు ప్రోత్సహించాలని సూచించారు. పోలీసుల ప్రాథమిక సూచన లు స్థానిక ఆర్జిఐ పోలీస్ స్టేషన్ శంషాబాద్ వారు బాల కార్మికులను పనిలో పెట్టుకోవడం లేదా బాల్య వివాహాలు జరిగితే కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

**ముఖ్యమైన అంశాలు:**

**1. అవగాహన పెంపొందించడం:** బాల్య వివాహాలు మరియు బాల కార్మికతపై ప్రజలలో అవగాహన కల్పించడం అత్యంత ముఖ్యం. ఈ సమస్యలపై సమాజంలో అవగాహన పెంచడం ద్వారా పరిస్థితులను మెరుగుపరచవచ్చు.

**2. సామాజిక మార్పు :** సమాజంలో సాయంవేళా అలవాట్లను మార్చడం, కుటుంబాల మైండ్ సెట్ లో మార్పు తెచ్చడం అవసరమని మాధవి రెడ్డి తెలిపారు.

**3. ప్రభుత్వ సహాయం:** ప్రభుత్వమే అందించే పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ఈ సమస్యలను పరిష్కరించడానికి అవసరమైన మద్దతును పొందవచ్చని ఆమె స్పష్టం చేశారు.

**4. బాలికల హక్కుల రక్షణ:** పిల్లల హక్కులను పర్యవేక్షించడం మరియు వారికి మంచి విద్య మరియు శిక్షణ అందించడం గురించి ఆమె ప్రస్తావించారు.

**సమాజానికి పిలుపు:** మాధవి రెడ్డి ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో పిల్లల భవిష్యత్తును కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరికీ సహకారం అవసరం అని ఆమె తెలిపారు. అందరికీ కలిసి ఈ సమస్యలపై పోరాటం చేయాలని ప్రోత్సహించారు.

సూర్య
www.suryaa.com



# మాలల చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయాలి



కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 19): మాలల చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు ఎం.వెంకటేశం శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 14న ప్రారంభమైన చైతన్య బస్సు యాత్ర హైదరాబాద్ నుంచి నల్గొండ, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, సంగారెడ్డి మీదుగా ఈ నెల 21న ఉదయం 10 గంటలకు మహబూబ్‌నగర్‌కు చేరుకుంటుందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర చైర్మన్ చెన్నయ్య, కో చైర్మన్‌లు ఎత్తపు కేశవులు, చెరుకు రాంచందర్, కరణం కిషన్, తాళ్లపల్లి రవి, నల్లాల కనకరాజు, బూర్గుల వెంకటేశ్వర్లు, రమేశ్ తదితరులు మహబూబ్‌నగర్‌కు రానున్నట్లు తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని వివిధ మాల సంఘాల నాయకులు, మాలలు పెద్ద ఎత్తున తరలి వచ్చి చైతన్య యాత్రను జయప్రదం చేయాలని కోరారు.

# జల్సా పోస్టర్‌ను ఆవిష్కరించిన మైనారిటీ నాయకులు



కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 19): ఈ నెల 21న కోస్గి పట్టణంలోని మదీన మస్జీద్‌లో జరిగే ఫైజానే గౌసుల్ ఆజామ్ జల్సా పోస్టర్‌ను మైనారిటీ నాయకులు ఆవిష్కరించారు. శనివారం కొడంగల్ పట్టణంలోని మక్కా మస్జీద్‌లో మాజీ ఉప సర్పంచ్ ఎస్ఎం.గౌసన్ ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21న కోస్గిలో జరిగే జల్సాకు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాఖాన్, షేక్ ఆదిల్, ఖాలీద్, యూసుఫ్, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

# వజ్రేష్‌కు అంజనేయులుగౌడ్, వినోద్ జన్మదిన శుభాకాంక్షలు



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(అక్టోబర్, 19: మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ జన్మదినం సందర్భంగా శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకొని విమానాశ్రయానికి చేరుకోగా చౌదరిగూడ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కట్ట అంజనేయులుగౌడ్‌తో పాటుగా మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కేశపావుల వినోద్‌కుమార్ అక్కడి వెళ్లి ఇరువురు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కర్రె రాజేష్‌తో కలిసి వజ్రేష్ యాదవ్‌కు స్వాగతం పలికి ఆయనను శాలువా పూలమాలతో సన్మానించి కేక్‌కట్ చేయించారు.

# శ్రీ నేతాజీ విద్యాభవన్‌లో 'రెడ్ డే' వేడుకలు



కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 19): కొడంగల్ పట్టణంలోని శ్రీ నేతాజీ విద్యాభవన్‌లో శనివారం రెడ్ డే వేడుకలు నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు ఎరుపు రంగు దుస్తులు ధరించి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వంశీ రెడ్ డే గురించి విద్యార్థులకు వివరించారు. ప్రకృతిలో అత్యంత అందమైన వస్తువుల్లో ఒకటి రంగులు, అవి కంటికి ఓదార్పునిస్తూ జీవితానికి కాంతిని ఇస్తాయన్నారు. రెడ్ డే వేడుక అనేది ఒక అద్భుతమైన అభ్యాస కార్యకలాపం అన్నారు. రంగుల ఆధారంగా వస్తువులను క్రమబద్ధీకరించేందుకు, వర్గీకరించడానికి పిల్లలకు సహాయ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 మెయిన్స్ పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ రాధికా గుప్తా



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 19)ః గ్రూప్-1 మెయిన్స్ పరీక్షా కేంద్రాల్లోని ఏర్పాట్లను అదనపు కలెక్టర్ రాధికా గుప్తా పరిశీలించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తున్న గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిర్వహణలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్ పల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, మేడ్చల్ లోని హైదరాబాదు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్ మెంట్ , దూలపల్లిలోని సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కాలేజీల పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాఅదనపు కలెక్టరు రాధికా గుప్తా పర్యవేక్షించారు.

# హిందూ దేవాలయాలపై దాడులను అరికట్టాలి

- విశ్వహిందూ పరిషత్ ఉప్పల్ జిల్లా ఉపాధ్యక్షులు, ఘట్‌కేసర్ బజరంగ్‌దళ్ వ్యవస్థాపకులు పసులాది చంద్రశేఖర్ ముదిరాజ్
- దాడులకు నిరసనగా ఘట్‌కేసర్‌లో మహాధర్నా




ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(అక్టోబర్, 19): హిందూ దేవాలయాలపై దాడులను అరికట్టాలని విశ్వహిందూ పరిషత్ ఉప్పల్ జిల్లా ఉపాధ్యక్షులు, ఘట్‌కేసర్ బజరంగ్‌దళ్ వ్యవస్థాపకులు పసులాది చంద్రశేఖర్ ముదిరాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలో ముత్యాలమ్మ ఆలయంలో దేవత విగ్రహం మీద దాడి, రాష్ట్ర వ్యాప్తంగా హిందూ ఆలయాలపై జరుగుతున్న దాడులను నిరోధించడంలో ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ ఘట్‌కేసర్‌లో శ నివారం ఉప్పల్ జిల్లా విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో మహాధర్నా చేపట్టారు. పసులాది చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున హిందూ సంఘాల కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుంచి హిందూ దేవాలయాలపై దాడులు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సరైన విధంగా స్పందించి దాడులను అరికట్టాలని లేని పక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్ బజరంగ్‌దళ్ అధ్యక్షులు పెద్దబోయిన అరవింద్, వైస్ ప్రెసిడెంట్ మహేందర్, గణేష్, విశ్వహిందూ పరిషత్ సంయోజక్ కార్యదర్శి శ్రీనివాస్‌చారి, సంయోజక్ సదానంద్, ఉపాధ్యక్షులు నర్సింహారె డ్డి, గోరక్షక్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌గౌడ్, కార్యకర్తలు ఉదయ్, శ్రావన్, దీపక్, అభినవ్, విజయ్, నరేష్, రామ్‌రతన్, కృష్ణ, రాహుల్, శివ, నరసింహ, మధు, పవన్, పి.శ్రీరాములు, యు.రాజేష్, లంబ శ్రీనివాస్, వి.అశోక్, ఎల్.ప్రవీణ్, బి.విజయ్, వేముల జనార్ధన్, శివ, జోష్ణ, బంటి తదితరులు పాల్గొన్నారు.

# ఘట్‌కేసర్‌లో పరీక్షలకు హాజరయ్యే గ్రూప్-1 అభ్యర్థులకు వైఎస్‌ఆర్ ట్రస్టు ద్వారా వసతి ఏర్పాటు చేస్తాం

- అవసరమైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలి
- ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(అక్టోబర్, 19): ఘట్‌కేసర్‌లో నిర్వహించే గ్రూప్ వన్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు వసతి ఏర్పాటు చేయనున్నట్లు ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి, బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఘట్‌కేసర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 21 నుండి వారం రోజుల పాటు జరగనున్న గ్రూప్ వన్ పరీక్షలకై వివిధ ప్రాంతాల నుండి ఘట్‌కేసర్‌కు వచ్చే అభ్యర్థులకు తన వైఎస్‌ఆర్ ట్రస్టు ద్వారా వసతి కల్పించనున్నట్లు తెలిపారు. మహిళల అభ్యర్థులకు స్థానికంగా హాస్టళ్లలో ఉండేందుకు ఏర్పాటు చేస్తామన్నారు. అవసరమైన అభ్యర్థులు ఈ నంబర్లకు 9849441789, 6301262064, 9985768758, 9989891899, 9949316679, 9652577525కు సంప్రదించాలని కోరారు.

## హిందూ దేవాలయాలపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి



**శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 19) :** తెలంగాణ రాష్ట్రంలో హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులకు నిరసనగా బజరంగ్దళ్రా, ఆధ్వర్య ంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చింది నేపథ్యంలో బజరంగ్దళ్ శంషాబాద్ శాఖ ఆధ్వర్యంలో శంషాబాద్ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులపై తెలంగా ణ ప్రభుత్వం వెంటనే స్పందించాలని, మరొకమారు ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్, భాస్కర్ రెడ్డి,, బజరంగ్దళ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్ రైతు భరోసా వెంటనే అందించాలి



**శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 19) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ రైతు భరోసా లేదని చేతులెత్తేసిన నేపథ్యంలో...తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా కార్యాలయం శంషాబాద్ లో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు దహనంసహనం చేశారు. ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ రైతు భరోసాను వెంటనే అందించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు ఎస్ వెంకట్ రెడ్డి, మఠాధిపతి పరమేశ్వరమ్మ, నందు పంతులు, చిన్నగండు రాజేందర్, విరమల, హనుమంత్ ముదిరాజ్, కుంటి చరణ్, రాచమల్ల రమేష్ గారు చిన్న గండు భాస్కర్, హరికృష్ణ బ్రహ్మంగారు తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఐ మధును కలిసి శుభాకాంక్షలు తెలిపిన సీపీఎం నాయకులు



**మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 19) :** ఇటీవల మంచాల పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టిన సీఐ మధును శనివారం చిత్తాపూర్ గ్రామ సీపీఎం నాయకులు జిలమోని శర్మ, ఏర్పుల రాకేష్, జిలమోని మహేందర్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకై కృషి చేసి మండలంలో మంచి పేరు తెచ్చుకోవాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

# సీపీఎం నాయకుడు జోగు కృష్ణ మృతి

★ నివాళులర్పించిన ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కాడిగల భాస్కర్

★ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల యాదయ్య, కె.జగన్ తదితరులు



**మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 19) :** మండలంలోని బండలేమూర్ గ్రామానికి చెందిన సీపీఎం నాయకుడు జోగు కృష్ణ అనారోగ్యంతో మృతి చెందారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కాడిగల భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల యాదయ్య, కె. జగన్, జగదీష్,లు శనివారం మృత దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో పార్టీ బలోపేతానికి కామ్రేడ్ కృష్ణ ఎనలేని కృషి చేశాడని గుర్తుచేశారు. నివాళులర్పించిన వారిలో మండల కార్యదర్శి నాగిళ్ల శ్యామ్‌సుందర్, నాయకులు పోచమోని కృష్ణ, మండల నాయకులు, గ్రామ శాఖ నాయకులు తదితరులు ఉన్నారు.

# నూతన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయాలి

★ ఏడికి వినతిపత్రం అందించిన చీదేడ్ గ్రామస్థులు



**మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్19) :** మండలంలోని చీదేడ్ గ్రామంలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం గ్రామస్థులు ఏడిని కలిసి వినతిపత్రం అందించారు. బోడకొండ నుండి దాత్‌పల్లికి వేసిన విద్యుత్ లైన్ ఎప్పుడో 50, 60 సంవత్సరాల క్రితం వేసిన లైన్ కారణంగా చిన్నపాటి వర్షం పడినప్పుడల్లా చీదేడ్ గ్రామంతో పాటు, దాద్‌పల్లి, వెంకటేశ్వర తండా గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి కృషి చేస్తానని ఏడి చెప్పినట్లు గ్రామస్థులు తెలిపారు. ఏడిని కలిసిన వారిలో యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొర చరణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బస్సు శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు ఇటికాల ప్రకాశ్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వెంకటేష్, సీపీఐ నాయకులు బాలయ్య, మాజీ సర్పంచ్ శంకరయ్య, సీపీఎం నాయకులు దేవరకొండ నర్సింహ, తోడే సత్తయ్య, మోర యాదయ్య, తాండ్ర జంగయ్య తదితరులు ఉన్నారు.

# స్మశాన వాటిక స్థలాన్ని కార్యరూపం దాల్చండి...



**మణికొండ, మేజర్ న్యూస్(అక్టొబర్ 19) :** మణికొండ మున్సిపల్‌లోని ముస్లిం స్మశాన వాటిక గూర్చి మణికొండ మైనారిటి జాయింట్ యాక్షన్ కమిటి చైర్మన్ జనాబ్ జాఫర్ అహ్మద్, ప్రసిడెంట్ సయ్యద్ ఆమెర్, కార్యదర్శి జనాబా అక్బర్ ఆలి వారి ఆధ్వర్యంలో కొనసాగుతున్న కార్యచరణను ది సిటిజన్ కౌన్సిల్ గతంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను కలిసి అత్యంత కీలకమైన ముస్లిం స్మశాన వాటిక నెక్నాంపూర్ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 44లో చాలా కాలాంగా జాప్యం జరుగుతుందని తెలిపారు. కలెక్టర్ త్వరగా పూర్తి చేయాలని గండిపేట మండల ఎమ్ఆర్ఓ ను ఆదేశించారు. అయినా కూడా పనులు ముందుకు సాగకపోవడంతో శనివారం సిటిజన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో కార్యాచరణ రూపం దాల్చడానికి చోరువ చూపాలని సదరు మండల తహసిల్దారును, అధికారు లను కలిసి విన్నవించుకున్నారు.
ఈ కార్యక్రమంలో కౌన్సిల్ అధ్యక్షులు అందె లక్ష్మణ్‌రావు, ప్రధాన కార్యదర్శి షేక్ ఆరీఫ్ మహమ్మద్, సంయుక్త కార్యదర్శి ఉపేంద్రనాథ్‌రెడ్డి, బొడ్డు శ్రీధర్, జన్మాబ్ షేక్ అల్లా బకష్, జనాబ్ మౌలానా సలాం, జనాబ్ షేక్ హమ్మీద్, ముట్టంగి లక్ష్మయ్య, యాలాలా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరు సహకార సంఘానికి రుణాలు మంజూరు చేయాలి

★ పిఎసిఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్ ★ వినతి పత్రం అందజేసిన చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ పొట్టి ఆనంద్



**కందుకూరు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 19):** కందుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలు మంజూరు చేయాలని సంఘం చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, డిసిసిబి డైరెక్టర్ పొట్టి ఆనంద్ లు కోరారు. శనివారం డిసిసిబి చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య కు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... కందుకూరు సొసైటీకి పంట రుణాలు రెండు కోట్లు దీర్ఘకాలిక ఋణం, దీర్ఘకాలిక ఋణం మూడు కోట్లు మంజూరు చేయాలని కోరారు. గతంలో రెండున్నర కోట్లు పంట ఋణం, మూడు కోట్లు దీర్ఘకానిక రుణము మంజూరైనదని కానీ అప్లికేషన్ పెండింగ్ లో ఉన్నందువలన ఇంకా సొసైటీకి అందదలేదని అందుచేత త్వరగా మంజూరు ఇవ్వగలరని చైర్మన్ ను కోరారు. ఈ సందర్భంగా చైర్మన్ సత్తయ్య మాట్లాడుతూ.... త్వరలోనే సహకార సంఘానికి దీర్ఘకాలిక స్వల్పకాలిక రుణాలను మంజూరు ఇప్పిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# ప్రమాదకరంగా జల్ పల్లి చెరువు బ్రిడ్జి



**జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 19) :** దేశి దాబా నుండి జల్ పల్లి కమాన్ కు వెళ్లి మార్గంలో ఉన్న జల్ పల్లి పెద్ద చెరువు బ్రిడ్జి రోడ్డు ప్రమాదకరంగా మారింది.అతి పురాతనమైన కల్వర్టు చెరువు బ్రిడ్జి రోడ్డు కృంగిపోవడంతో ప్రయాణం చేసే వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దేశి దాబా నుండి జల్ పల్లి గేటు వరకు 2 కోట్ల రూపాయల వ్యయంతో రోడ్డును, చెరువుకు సంబంధించిన పురాతన బ్రిడ్జిపై కూడా సిసి రోడ్డును నిర్మించారు.కానీ ప్రస్తుతం ఆ బ్రిడ్జి రోడ్డు కృంగిపోవడంతో అటుగా ప్రయాణం చేసే వాహనదారులు బ్రిడ్జి ఎప్పుడు కూలిపోతుందో అని భయపడుతున్నారు. ఆ రహదారిలో నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు జరుగుతాయి. చెరువు రోడ్డు మార్గంలో భారీ వాహనాలు వెళ్లడమే దీనికి కారణం అంటున్నారు.
వాహనదారులు, స్థానిక జల్ పల్లి ప్రజలు. అధికారులు వెంటనే స్పందించి చెరువు బ్రిడ్జి రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని కోరుతున్నారు.

# సంగమేశ్వరా మాకింకా దిక్కెవ్వరూ ఓ పేద పూజారి వేదన

- ★ మూడు తరాలుగా పూజిస్తే.
- ★ జీతబత్యాలు లేవు,ఉన్న భూమికి ఎసరా?
- ★ తము ఏలా జీవించేది,పేద పూజారీల నిట్టూర్పు.














మర్పల్లి మేజర్‌న్యూస్ (అక్టోబర్19)కూడ,గూడు లేకున్నాసంగమేశ్వరునికి సేవచేస్తే ఎప్పుడైనా కరుణించలేక పోతాడా అంటూ ఓ పేద పూజారి ఆర్థిక ఇబ్బందులున్న చిరిగిన పంచేకట్టుతో దీపంకు డబ్బులు లేకున్న ఎంతో ఇబ్బంది పడుతూ ఉదయం,సాయంత్రము పూజలు చేస్తూ మూడు తరాలుగా కాలం గడుపుతున్న ఓ పేద పూజారీల ధీనగాధ వివరాలలోకి వెళ్ళితే.మర్పల్లి మండల పరిధిలోని భూచన్‌పల్లి గ్రామ శివారులో 70 సంవత్సరాలుగా పూజలు చేస్తూ అతి కటిక ధరిద్రంలో నైనా ఈశ్వరుని సేవను మరువకా మూడుతరాలుగా పూజలు చేస్తూ కాలం గడుపుతున్న ఓపేద మఠం స్వామిలకు నేడు ఉన్న దేవునిభూమిని సైతం తమకు కాకుండా ఇ.ఓ ను నియమించడంతో మాకు దిక్కెవ్వరు ఈశ్వరా అంటూ ఆ పేద పూజారీలు నిట్టూరుస్తూన్నారు.శీళ్ళ సంగప్ప అనే ఓ రైతు వంట చెరుకు కోసం వెళ్ళగా గర్ర గట్టు సమీపంలో ఓ–పొన్న––చెట్టు నీడలో తల వాల్చగా అక్కడె ఓ శివ లింగం లభించింది ఆ శివలింగం శ్రీరాముని కాలం నాటిదనీ రాముని భాణం గుర్తు సైతం ఉందనీ అక్కడే పొన్న చెట్టునీడలో ప్రతిష్ఠించి రోజు పూజలు చేసేవాడు అలా కొంత కాలం తర్వాత తనుచిన్న గుడికట్టిపూజలు చేశాడు తనకు వృద్దాప్యం రావడంతో పూజలు ఎవ్వరు చేస్తారనే భావంతో వేధన చెందాడు తనకున్న సుమారు 14 ఎకరాల పొలం సాగు చేస్తూ జీవించాడు ఇప్పుడు ఎవ్వరూ పూజలు చేస్తారనీ ఎదురు చూడగా ఈశ్వరుని క1పతో అత్తెల్లి గ్రామానికి చెందినమఠం మిచ్చయ్యస్వామి కలువడంతో సంగప్ప తన మనస్సులోనిమాటను బిచ్చయ్యస్వామికి చెప్పూతూ ఈ పోలం సాగు చేసి జీవిస్తూ ఈ శ్వరునికి పూజలు చెయ్యాలనీ ఆయన లిఖిత పూర్వకంగా రాసి ఇచ్చాడు.బిచ్చయ్య స్వామీ అనంతరం వారి కుమారుడు నాగలింగంస్వామి,తను పొలంలో బాగ శ్రమిస్తూ పంలు పండిస్తూ తన శాయశక్తిగా డబ్బు సమకూరుస్తూ ధాతల సాయంతో కొంత డబ్బుసేకరిస్తూ సుమారు 15 లక్షల రూపాయలతో ఆ గుడిని పెద్దగా నిర్మించాడు.సంగమేశ్వరస్వామి అనుగ్రహం ఆ గుడిలో ఎవ్వరు అభిషేకించి పూజించినా వారి కోరికలు కొంగుభంగారం అవుతాయనీ ప్రజల విశ్వాసం తో ప్రజలు పూజిస్తారు కాని నేటికికూడ రూపాయ ఆదాయం లేదు కాని ఇ.ఓ నియమించడంతో తమ కష్టం వృధా పోతుందా ఆ భూమిసైతం తమకు దక్కక పోతుందాఅంటూ వారు నిట్టూరూస్తూన్నారు,నాగలింగంస్వామీ తో పాటు అతని కుమారుడుఅభిలాష్‌స్వామీకూడా రోజువారిగా పూజలు చేస్తూ కాలం గడుపుతున్నారు.గ్రామస్తులు సైతం మా గుడికి ఇ.ఓఅవసరం లేదనీ తీర్మాణం చేసినట్లు వారు తెలిపారు.గుడి ఛైర్మన్ సూనంపల్లి చంధ్రన్నసైతం మాకు ఇ.ఓ అవసరం లేదనీ పేర్కోన్నాడు.

# చిరుత సంచారంపై అధికారుల పరిశీలన



కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 19): కొడంగల్ మండలంలోని పోచమ్మతండాలో చిరుత పులి సంచరిస్తుందని తండావాసులు సమాచారం ఇవ్వడంతో అధికారులు పరిశీలన చేపట్టారు. శనివారం కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, ఫారెస్టు బీట్ అధికారి ఆనంద్, సిబ్బంది పాదముద్రలను పరిశీలించారు. పంట పొలాలకు తండావాసులు ఒంటరిగా వెళ్లరాదని సూచించారు. చీకటి పడకముందే ఇళ్లకు చేరుకోవాలని తెలిపారు. పాదముద్రల నిర్ధారణ కోసం ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది గోపాల్ తదితరులు ఉన్నారు.

## ఆకృతి ప్రాజెక్ట్ అధ్వర్యంలో విద్యార్థులకు ఎక్స్‌పోజర్ విజిట్




షాబాద్ మేజర్ న్యూస్ ( అక్టోబర్ 19 ) : షాబాద్ మండలం నుండి ఆకృతి ప్రాజెక్టు వారు నాలుగు ఉన్నత పాఠశాలల పిల్లలను ఎక్స్పోజర్ విజిట్ లో భాగంగా సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ కు పోతుగల్ ఉన్నత పాఠశాల , సర్దార్ నగర్ ఉన్నత పాఠశాల ,బాలికల ఉన్నత పాఠశాల మరియు తాళ్లపల్లి ఉన్నత పాఠశాలల నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులను ,ప్రతి పాఠశాల నుండి 12 మంది విద్యార్థులను తీసుకువెళ్లడం జరిగింది. అక్కడ విద్యార్థులలో ఉన్న సైన్సు ప్రతిభను గుర్తించేలా విద్యార్థులకు ఆర్ట్స్ కాంపిటీషన్, సైన్సు ఉపన్యాసాల పోటీ, సైన్స్ డిబేట్, నిర్వహించడం జరిగింది విద్యార్థులకు గెలిచిన వారికి బహుమతులను 26వ తేదీన ఇవ్వడం జరుగుతుంది. ఇవే కాకుండా విద్యార్థులకు 9వ తరగతి పాఠ్య పుస్తకాలలో ఉండే సైన్స్ ప్రయోగాలను చేసి పిల్లలకు ప్రత్యక్షంగా చూపించడం జరిగింది వీటి ద్వారా విద్యార్థులలో సన్స్ యొక్క ప్రతిభను పెంచగలుగుతాయి ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాలలో ఉన్న సైన్స్ ఉపాధ్యాయులు జర్నయ్య , సుధీర్, దుర్గ భవాని మేడం, విద్యార్థులు,మరియు ఆకృతి ప్రాజెక్టు నుంచి అకాడమిక్ కోఆర్డినేటర్ ఎన్ శ్రీను యాదవ్ మరియు ప్రాజెక్టు లీడర్. పవిత్ర, ఫీల్డ్ ఆఫీసర్లు ప్రవళిక ,నవిత ,మరియు పవన్ పాల్గొని ఈ ఎక్స్పోజర్ విజిట్ ని విజయవంతం చేశారు.

### కుత్బుల్లాపూర్ శ్రీ భూనిళ సమేతవెంకటేశ్వర స్వామి దేవాలయం నూతన కమిటీ ఎన్నిక.



అబ్దుల్లాపూర్ మెట్టు, మేజర్ న్యూస్,(అక్టోబర్ 19) : కుత్బుల్లాపూర్ గ్రామ శ్రీశ్రీశ్రీ భూనిళ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ గా కోంద్ర ఏలమయ్య బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కోంద్ర ఏలమయ్య కు, డైరెక్టర్లకు పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రహదారి భద్రత – మనందరి భాధ్యత





★ రహదారి భద్రతా నిపుణులు ధీరేంద్ర సామినేని
★ మేడ్చల్ కలెక్టరేట్ లో రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(అక్టోబర్,19)**:రోడ్డు ప్రమాదాలు అపారమైన ప్రాణ, ధన నష్టాన్ని కలిగిస్తున్నాయని, రహదారిని ఉపయోగించే మనమంతా భద్రతా నియమాలను పాటించడం ద్వారా చాలా ప్రమాదాలను నివారించవచ్చని రహదారి భద్రత నిపుణులు దీరేంద్ర సామినేని అన్నారు. శనివారం రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు ను జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్లోట్రాన్స్ పోర్ట్ డిపార్ట్మెంట్, మేడ్చల్ మల్కాజిగిరి వారి ఆధ్వర్యంలో రహదారి భద్రత నిపుణులు దీరేంద్ర సామినేని కలెక్టరేట్ ఉద్యోగస్తులకు, అధికారులలకు,డ్రైవర్ లకు అవగాహన కల్పిస్తూ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ధీరేంద్ర సామినేని మాట్లాడుతూ... జీబ్రా గుర్తు వున్నచోట మాత్రమే రోడ్డు దాటాలని, ఫుట్ పాత్ లేని చోట్ల రోడ్డుకు కుడి వైపున నడవాలన్నారు. వాహనాలు నడుస్తున్నప్పుడు ట్రాఫిక్ ఐలెండ్ (రోడ్డు మధ్యలో వుండే కట్ట) నుంచి బయటకు అడుగు పెట్టడం చాలా ప్రమాదమని, కనపడని రోడ్డు మలుపులు దగ్గరికి వెళ్లినప్పుడు ఎక్కువ జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు హెల్మెట్, సీటుబెల్ట్ ఉపయోగించడం తప్పనిసరి అన్నారు. అలాగే దారులు తిరిగేటప్పుడు సిగ్నల్ వాహన వాహనం, వన్ వేలో నడపరాదని సదస్సులో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రాన్స్ పోర్ట్ అధికారి యం. రఘునందన్ గౌడ్, ట్రాఫిక్ ఎసిపి . కడారు వెంకట్ రెడ్డి,కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఎల్. రామ్ మోహన్,జిల్లా యువజన క్రీడల అధికారి గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో వృద్ధురాలిపై మనువడి దాడి







- **అక్కడికక్కడే మృతి**
- **రావల్ కోల్ గ్రామంలో దారుణం**

మేడ్చల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 19) : మద్యం మత్తులో నానమ్మపై సొంత మనువడి దాడి చేశాడు. డబ్బులు అడుగుతు తలను గోడకు బాదడంతో విలవిలలాడుతూ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రావల్ కోల్ గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం... రావల్ కోల్ గ్రామానికి చెందిన బందెల బాలమ్మ కొంత కాలం కింద తనకు ఉన్న వ్యవసాయ భూమిని విక్రయించింది. వచ్చిన డబ్బులతో ఇద్దరు మనురాళ్ల పెళ్లిలకు సాయం చేసింది. తన కొడుకు మధుకు కూతుళ్లతో పాటు కొడుకు ప్రశాంత్ ఉన్నాడు. అతడు 10వ తరగతి వరకు చదువుకొని చిన్నా చితకా పనులు చేస్తూ మద్యానికి బానిసయ్యాడు. మనవరాళ్ల పెళ్లిళ్లకు సాయం చేసినట్టు తనకు కూడ డబ్బులు ఇస్తే బైక్ కొంటానని కొంత కాలంగా బాలమ్మను వేధిస్తున్నాడు. ఈ విషయంలో పలుమార్లు తగాదాలు జరిగాయి. రెండు రోజుల కింద పెళ్లయిన ఇద్దరు మనవరాళ్లు రావాల్ కోల్ గ్రామానికి వచ్చారు. వారి సమక్షంలో శుక్రవారం మరోసారి డబ్బుల కోసం గొడవ జరిగింది. మృతురాలి మనవరాళ్లు సైతం మద్యానికి బానిసై ఇష్టానుసారంగా డబ్బులు ఖర్చు చేస్తే నానమ్మ ఎలా డబ్బులు ఇస్తుందని వాదించారు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన ప్రశాంత్ సాయంత్రం బయటికి వెళ్లి మద్యం తాగి ఇంటికి వచ్చాడు. నానమ్మ బందెల బాలమ్మను డబ్బుల కోసం డిమాండ్ చేస్తూ తలకు గోడకేసి బాదాడు. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. విషయాన్ని తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి వృద్ధురాలి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం గాంధీ అస్పత్రికి తరలించారు. నిందితుడు ప్రశాంత్ ను పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.

# అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన రెవిన్యూ అధికారులు.







అబ్దుల్లాపూర్ మెట్టు, మేజర్ న్యూస్,(అక్టోబర్ 19): అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని అబ్దుల్లాపూర్ మెట్టు మండల తహసిల్దార్ సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం అబ్దుల్లాపూర్ మెట్టు మండల పరిధిలోని తట్టికాన సర్వే నెంబర్ 26 లో, పసుమాముల గ్రామంలో సర్వే నెంబర్ 422 లలో అక్రమ నిర్మాణాలను కూల్చి వేయడం జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలు చేపట్టేవారు ఎంతటి వారైనా సహించేది లేదని, అక్రమ నిర్మాణాలు చేపట్టే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వాగు కత్వలో పడి వ్యక్తి మృతి...?



**కేశంపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 19):** ప్రమాద వశాత్తు వాగు కత్వ నీటిలో పడి వ్యక్తి మృతి చెందాడు. ఈఘటన కేశంపేట మండలం తొమ్మిదిరేకుల గ్రామ సమీపం లోని వాగులో శుక్రవారం చోటు చేసుకుంది కేశంపేట్ సిఐ నరహరి తెలిపిన కథనం ప్రకారం వివరాలు... గ్రామానికి చెందిన కొండకళ్ల జంగయ్య (46) బహిర్భూమి లేదా స్నానానికని వాగు వద్దకు వెళ్ళానాడు. ప్రమాద వాశాత్తు వాగులోని కత్వలో పడి అందులో ఉన్న కంప చెట్లకు తట్టుకొని నీటిలో మునిగి ఊపిరాడక మృతి చెందాడు. మృతుడి బార్య కొండకళ్ల జంగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు సిఐ నరహరి తెలిపారు.

## హరితేజ గెలుపుకు ప్రత్యేక పూజలు



**జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 19):** బిగ్ బాస్ ప్రోగ్రాంలో పాల్గొన్న యాక్టర్ హరితేజ గెలుపొందాలని మామిడిపల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ ఆదిల్ల మామిడిపల్లి గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిగ్ బాస్ కాంటెస్ట్ లో పాల్గొన్న హరితేజ విజయం సాధించాలని, ప్రతి ఒక్కరు హరితేజకు ఓటింగ్ చేయాలని 79979837180 నెంబర్ కు మిస్ కాల్ ఇవ్వాలని కోరారు.

## హుండీ దొంగిలించబోయిన దొంగను పట్టించిన గ్రామస్తులు





**బాలాపూర్ మేజర్ న్యూస్(అక్టోబర్ 19):** బడంగ్పేట్ గ్రామంలోనీ పోచమ్మ తల్లి దేవాలయంలో అర్ధరాత్రి చోరీకి యత్నంచిన ఓ వ్యక్తిని పట్టుకొని గ్రామస్తులు మీర్పేట్ పోలీసులకు అప్పగించారు. ఈ ఘటన మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం... బడంగ్పేట్ గ్రామంలోని ప్రధాన గ్రామ దేవత పోచమ్మ తల్లి ఆలయంలో శుక్రవారం సుమారు అర్ధరాత్రి సమయంలో అమ్మవారి హుండి దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని గ్రామస్తులు పట్టుకొని పోలీసుల వారికి అప్పజెప్పారనీ తెలిపారు. మీర్పేట్ రైతు బజార్ వద్ద జె.కుమార్ (25) విద్య బోర్వెల్ పనిచేస్తూ జీవన కొనసాగిస్తున్నాడు అని అన్నారు. శనివారం ఉదయం గ్రామ పెద్దలు పోచమ్మ తల్లి ఆలయంలో సిఐ సమక్షంలో రాతపూర్వకంగా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు మేరకు సిఐ స్పందిస్తూ దీనిపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ప్రధానిమోడితోనే పేదలకు మేలు

**- దేశ ప్రగతి ప్రధాని మోడీతోనే సాధ్యం - బీజేపీ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాండు రంగారెడ్డి, అనంత్ రెడ్డి**



**చేవెళ్ల, మేజర్ న్యూస్ (19 అక్టోబర్) :** పేదల సంక్షేమానికి మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉందని, మోడితేనే పేదలకు మేలు జరుగుతుందని బీజేపీ మండల అధ్యక్షులు దేవర పాండు రంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర అత్తెల్లి అనంత్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటికీ తిరుగుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. చేవెళ్ల మండల కేంద్రంలోని పలు కాలనీల్లో ఇంటింటికీ తిరుగుతూ బడుగు, బలహీన వర్గాలు, పేదల సంక్షేమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ సభ్యత్వ నమోదు చేయించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీజేపీతోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుంతని, పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. భారత దేశ ప్రగతి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతోనే సాధ్యమన్నారు. బీజేపీ సభ్యత్వ నమోదుకు 8800002024 నెంబర్కి మిస్డ్ కాల్ ఇచ్చి మద్దతు తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అడ్డెడ్ల శ్రీనివాస్, అల్లాడ శ్రీనివాస్ రెడ్డి, సాయిరాం, శివ, ఇంద్రసేనారెడ్డి, అర్రపల్లి అశోక్, జయసింహారెడ్డి, బండారి శేఖర్రెడ్డి, గణేష్, చాకలి శ్రీనివాస్, చేగూరి ప్రవీణ్ రెడ్డి, టింకు, సారా శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఎం వేధిస్తున్నాడు..!

**ఎమ్మెల్యేతో మొరపెట్టుకున్న మహిళా వీవోఏలు**



**షాద్నగర్, మేజర్న్యూస్ (అక్టోబరు 19):** మహిళా వీవోఏలను మానసికంగా వేధిస్తూ ఉద్దేశ పూర్వకంగా ఇబ్బందులకు గురిచేస్తున్న ఏపీఎంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మహిళలు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్తో మొరపెట్టుకున్నారు. శనివారం షాద్నగర్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసిన మహిళ వీవోఏలు ఏపీఎంపై ఫిర్యాదు చేస్తూ తమ గోడు వెల్లబోసుకున్నారు. మహిళలు అని చూడకుండా అసభ్యకరంగా మాట్లాడుతూ మానసికంగా ఇబ్బందికి గురిచేస్తున్నాడని ఫరూఖ్నగర్ ఏపీఎం నాగేష్పై ఫిర్యాదు చేశారు. గ్రామ సంఘాలలో వీఓఏలకు ఇతరులకు మధ్య చిచ్చుపెట్టి వాటిని నడకుండా చేస్తున్నాడని ఆరోపించారు. రివ్యూ మీటింగుల్లో వ్యక్తిగత దూషణలు చేస్తూ ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్నాడని, ఈ విషయమై యూనియన్గా వెళ్లి అతడిని ప్రశ్నిస్తే టార్గెట్ చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నాడని అన్నారు. ఇటీవలే ఫరూఖ్నగర్ మండలంలోని 25 మందికి షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. మహిళ వీవోఏలకు రాత్రి పది గంటల వరకు ఫోన్లు చేసి అనవసర సంభాషణ చేస్తున్నాడని వారు తెలిపారు.

**విచారణ జరిపి సమస్య తీర్చండి..**

వీవోఏల ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మహిళా సమాఖ్య ప్రాజెక్టు డైరెక్టర్కు ఫోన్ చేసి ఈ సంఘటన పట్ల పూర్తి విచారణ జరపాలని ఆదేశించారు. మహిళలకు ఇబ్బందులు కలగకుండా స్వయంగా పీడీ క్షేత్రస్థాయిలో విచారణ జరిపి సమస్య సర్దుమనిగేలా చూడాలని తెలిపారు.

# ఆలయాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేయండి

**షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**




**షాద్నగర్, మేజర్న్యూస్ (అక్టోబరు 19):** ఆలయాల అభివృద్ధికి అందరు అంకితభావంతో పనిచేసి భక్తి మార్గాన్ని చాటాలని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని చౌడమ్మగుట్ట హనుమాన్ ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన ఆకుల రాఘవేందర్ జ్ఞాపకార్థం అతని తండ్రి ఆకుల వెంకటేశం హనుమాన్ ఆలయ అభివృద్ధికి పది లక్షల రూపాయల చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చౌడమ్మగుట్ట హనుమాన్ దేవాలయానికి సీజీఎఫ్ నిధుల కింద 50 లక్షల రూపాయలు అభివృద్ధి కోసం కేటాయించడం జరిగిందన్నారు. షాద్నగర్లో ఎంతో మహిమ గల ఆలయంగా పేరు గడించిన చౌడమ్మగుట్ట ఆలయ అభివృద్ధికి భక్తులు పెద్ద ఎత్తున సహాయ సహకారాలు అందించడం సంతోషకరమైన విషయమన్నారు. దైవాన్ని నమ్ముకొని చిత్తశుద్ధితో పనిచేస్తే విజయం వరిస్తుందన్నారు. చౌడమ్మగుట్ట ఆలయంతో పాటు ఎలికట్ట భవానీ మాత ఆలయ అభివృద్ధికి తమవంతుగా ఒక్కో ఆలయానికి ఐదు లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. మానవజన్మ ఎంతో గొప్పదని ఈ జన్మలో సమాజసేవతో పాటు భక్తి శ్రద్ధలతో నడవడిక కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వెంకట్రాంరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, మాజీ ఎంపీటీసీలు భార్గవ్ కుమార్ రెడ్డి, ఎలికట్ట శ్రీశైలం, తుపాకుల శేఖర్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్రాజ్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, అగ్గనూరు బస్వం, రఘుమారెడ్డి, కౌన్సిలర్లు విశాల విశ్వం, కృష్ణవేణి, లతా శ్రీశైలం, వర్ష, భక్తులు యంసాని శ్రీనివాస్, పులిమామిడి శ్రీశైలం గౌడ్, యంసాని నర్సింలు, రాయికల్ శ్రీను, పెద్ది రాంమోహన్, రమేష్, లింగారెడ్డిగూడెం అశోక్, ప్రవీణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రత్న అందరికి.. ఆదర్శం ప్రాయులు

★ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్వార్థ రాజకీయాల కోసం వాడుకోవద్దు

★ మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 19):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్భారతరత్న అందరికీ ఆదర్శప్రాయులని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్వార్థ రాజకీయాల కోసం వాడుకోవద్దని మాజీ మంత్రి మహేశ్వరం శాసనసభ్యురాలు ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ వ్యక్తిగతంగా మా కుటుంబానికి ఎనలేని గౌరవం ఉందని అసందర్భంగా లేని అంశాన్ని వక్రీకరించి సోషల్ మీడియాలో పెట్టడం మంచి పద్ధతి కాదన్నారు. అక్కడక్కడ జరిగిన చర్చ వేరని మార్ఫింగ్ చేసి చేస్తున్న అబద్ధపు ప్రచారం వేరని అన్నారు. ఎక్కడైతే బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి భూమి పూజ చేశారో అక్కడే ఆ మహనీయుని విగ్రహం ఏర్పాటుకు తాను పూర్తి సహాయ సహకారాలు అందజేస్తానని వెంటనే పని ప్రారంభించాలని మాజీమంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# 15వ డివిజన్లోనీ పద్మావతి కాలనీలో సిసి రోడ్ నిర్మాణ పనులు



**బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 19) :** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ సమక్షంలో పద్మావతి కాలనీ, సీతా ఎవెన్యూ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేషన్ మేయర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి,బండారి మనోహర్, నాయకులు ఎర్ర జైహింద్, అఫ్జల్, మహమ్మద్,కార్పొరేషన్ అధికారులు, మహిళలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాకమీషన్ సభ్యులుగా చారగొండ వెంకటేష్‌కు సముచిత స్థానం

**– ఆర్కపల్లి తాజా మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య**



**మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 19) :** విద్యార్థి సంఘ నాయకులుగా, ఉన్నత విద్యావంతులుగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంలో కీలకభూమిక పోశించిన తెలంగాణ మలిదశ ఉధ్యమకారుడు, కాంగ్రెస్ నేత చారగొండ వెంకటేష్‌కు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విద్యాకమీషన్ సభ్యులుగా స్థానం కల్పించడం హర్షణీయమని మాడ్గుల మండలం ఆర్కపల్లి తాజా మాజీ సర్పంచ్, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ కమిటి కార్యదర్శి ఏర్పుల జంగయ్య అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రసాధన ఉధ్యమంలో చురుకైన పాత్ర పోశించిన వెంకటేష్ గత పదేండ్ల కాలంగా ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా గత పాలన సాగకపోవడంతో ప్రజాచైతన్యానికి శ్రీకారం చుట్టిన ఉధ్యమకారులతో కలిసి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి తెచ్చేందుకు చారగొండ వెంకటేష్ చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర విద్యాకమీషన్ సభ్యులుగా స్థానం కల్పించడం అభినంధణీయమని ఏర్పుల పేర్కొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం అణగారిన వర్గాల జ్ఞానాన్ని శాసించే విధంగా ఉన్నట్లుంది

★ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 29 జీవో ను రద్దు చేయాలి ★ రాత పరీక్షల కన్నా ఇంటర్వ్యూలో తెలంగాణ ప్రభుత్వం తారతమ్యం

★ సమాజాన్ని అనుగదొక్కాలనుకున్న ఏ ప్రభుత్వనికైనా మూల్యం తప్పదు ★ బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్

**బాలాపూర్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 19) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 29 జీవోను వెంటనే రద్దు చేయాలని బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ డిమాండ్ చేశారు.మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ ఛాంబర్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 29వ జీవో తీసుకురావడం వల్ల అగ్రకులాలకే న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ కులాలకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆరోపించారు. నిరుద్యోగుల అణగారిన వర్గాలకు రాత పరీక్షల్లో సుమారు 600 మార్కులు పైబడి వచ్చినాయి, అగ్రకులాలకు రాత



పరీక్షల్లో 600 మార్కుల కన్నా దిగువలో ఉన్న ఇంటర్వ్యూలో అగ్రకులాలకు 80 మార్కులు వెయ్యడం సమంజం కాదు ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు జ్ఞానమే లేదన్నట్టు ఇంటర్వ్యూలో 40 మార్కులు వెయ్యడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తగదని బీఎస్పి రాష్ట్ర కోఆర్డినేటర్ ఇబ్రహీం శేఖర్ హెచ్చరించారు. పరీక్షలో ఎక్కువ మార్కులు పొందిన విద్యార్థులకు ఇంటర్వ్యూలో తక్కువ మార్కులు ఏంటని ప్రశ్నించారు....? ఇదంతా రాజకీయ కుట్రని ఆరోపించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారమే నడవాలని ఇబ్రహీం శేఖర్ పేర్కొన్నారు. జీవో 29 పైన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పూర్తి వివరాలతో ప్రజలకు వచ్చి వివరంగా వివరించాలని శేఖర్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 29వ జీవో రద్దు చేయకపోతే బిఎస్పి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమ చేపడతామని ఆయన మండిపడారు.

# సమస్యల పరిష్కారానికై ఎమ్మెల్యే కసిరెడ్డికి గిరికొత్తపల్లి గ్రామస్థుల వినతి



**మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 19) :** మాడ్గుల మండలం గిరికొత్తపల్లి గ్రామంలో నెలకొన్న ప్రజాసమస్యలను పరిష్కరించేలా చొరవచూపాలని కోరుతూ శనివారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాసాని గోపాల్‌రెడ్డి, గోరటి కృష్ణయ్యగౌడ్, బండారు వెంకటయ్యగౌడ్‌ల ఆధ్వర్యంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేసినట్లు యూత్ కాంగ్రెస్ నాయకులు గోరటి కార్తీక్ తెలిపారు. ఈ సందర్భంగా హైద్రాబాద్ నుండి మాడ్గుల మీదుగా తమ గ్రామానికి వచ్చే ఆర్టీసి బస్సు గత యేడాది కాలంగా అధికారులు నిలిపివేయడంతో మాడ్గుల, ఇబ్రహీంపట్నం, హైద్రాబాద్ వంటి దూరప్రాంతాల్లో ఇంటర్, డిగ్రీ చదువుకుంటున్న విద్యార్థినీ, విద్యార్థులకు చాలా ఇబ్బందిగా ఉందని, అదేవిధంగా గిరికొత్తపల్లి రంగసముద్రం చెరువును ఆక్రమణల నుండి పరిరక్షించేలా చర్యలు చేపట్టాలని వారు ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు. అంతేగాకుండ గిరికొత్తపల్లి నుండి రాందుగ్యాల గేటు వరకు, గిరికొత్తపల్లి నుండి ఇదంపల్లి వరకు బిటీ రోడ్డు మంజూరుచేసేలా చూడాలని కోరడం జరిగిందని కార్తీక్ తెలిపారు. ఈ మేరకు శనివారం గిరికొత్తపల్లి గ్రామస్థుల ఎమ్మెల్యేకు ఇచ్చిన వినతిపత్రం వివరాలను కార్తీక్ వెల్లడిస్తూ గిరికొత్తపల్లి నుండి నర్సంపల్లి వరకు వాగులో వంతెనలు నిర్మించేలా, నూతనంగా బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి నిధులు మంజూరుచేయించాలని వారు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరినట్లు కార్తీక్ వివరించారు. ఎమ్మెల్యే ను కలిసి వినతిపత్రం అందజేసినవారిలో నాయకులు బండారి వెంకటయ్యగౌడ్, ఆరుగొండ శ్రీనివాస్‌నేత, మర్ల నర్సింహ్మా, ఆరుగొండ మహేష్ , దేంది సంజీవరెడ్డి, సూర్య రవి, ద్యాప జయపాల్ రెడ్డి, సూరిగి మహేష్ కుమార్‌గౌడ్, శ్రీశైలం యాదవ్, జంగయ్య యాదవ్,, పెద్దవుర ఈశ్వరయ్య, యాదయ్య, పగిళ్ల వెంకటయ్య , అందుగుల రాములు , ఖదీర్ తదితరులున్నట్లు గోరటి కార్తీక్ తెలిపారు.

# సిద్ధాపూర్‌లో ఘనంగా ఎముకలు, కీళ్ల దినోత్సవం





**కొత్తూరు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 19):** కొత్తూర్ మండలం సిద్దాపూర్ గ్రామ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రేవతి సహకారంతో జిమ్స్ హోమియోపతిక్ మెడికల్ కాలేజీ – ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ పిల్లల ఎముకలు – కీళ్ళ దినోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిమ్స్ కాలేజ్ పిఢియాట్రిక్స్ పి.జి బృందం గర్భిణీ, బాలింతలకి పిల్లల్లో వచ్చే ఎముకలు, కీళ్లకు సంబంధించిన వ్యాధులు వాటి లక్షణాలు, త్వరగా గుర్తించేందుకు అనువైన పరీక్షల గురించి క్షుణ్ణంగా వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల్లో తరచుగా కాల్షియం లోపం వల్ల వచ్చే ఎముకల రుగ్మతలను నివారించవచ్చని, ఇవి భారతదేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య అని తెలిపారు. అవగాహన కార్యక్రమాల ద్వారా వ్యాధి పరిస్థితిని ముందుగానే గుర్తించడం వల్ల పిల్లలు వారి కుటుంబాలలో వ్యాధి భారాన్ని తగ్గించడానికి ముందస్తు జోక్యం చేసుకోవచ్చన్నారు. జన్యుపరమైన రుగ్మతలతో బాధపడే వారు తరచుగా ఈ పిల్లలు సమాజంలో నిష్కళంకులుగా నిర్లక్ష్యం చేయబడతారని వివరిస్తూ పీడియాట్రిక్ విభాగం పిల్లల యొక్క ముఖ్యమైన లక్షణాలు గుర్తించడానికి కొన్ని ఆధారాలను అందించారు.

ఎముకలు, కీళ్ళ సమస్యలకు వివిధ చికిత్సలు హోమియోపతి మందులతో వ్యాధిని నివారించవచ్చని వారు పేర్కొన్నారు. ఈ కార్యకామంలో డాక్టర్ రమ్యకృష్ణ, జిమ్స్ పి జి డాక్టర్లు ఫాతిహా సుల్తానాసభా, లహరి, రుఖియా, అభినయతో పాటు సుమారు 50 మంది అంగన్వాడీ చిన్నారులు, వారి తల్లులు, స్థానిక గర్భిణీ స్త్రీలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఎంపిపిఎస్ ప్రధానోపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.